# ఆ రాత్రి ★

★ బెహ్వర వీరభద్రరావు ★

రాత్రిపూట ఎంతసేపు చదివినా బాధఅనిపించేది కాదు. నాటేబిలుముందు పుస్తకాలు దొంతర్లుగా ఉన్నై ప్రక్కగోడకు బిగించ బడివుంది విద్యుద్దీపం. ఇటుదక్షిణంగా కిటికీవుంది. దానిగుండా చల్లని పిల్లగాలులు నిరాఘాటంగా చొరబడుతున్నై. ఎదురుగుండా టిక్ టిక్ మంటూ గోడగడియారం నిశ్శబ్దాన్ని భంగపరుస్తూంది అప్పుడప్పుడు గంటలూ. అరగంటలూ సూచిస్తూ నాదృష్టినటు త్రిప్పుకుంటూంది. విద్యుద్దీపకాంతిలో నానేత్రాలు అక్షరాలమీద పరుగెత్తుతున్నయ్. అనుకున్న శ్రమకంటే యెక్కువగానే తీసుకొంటోంది నా భౌతిక శరీరంకూడ అనాడు.

అటుచూసి టైం తెలుసుకున్నా. 2 గంటలు సూచించింది తిరిగిచదువుప్రారంభం. వీధిలోకుక్కలుగొడవప్రారంభించాయి చదువుసాగటములేదు తొందరపాటు కల్గుతూంది కాలం మాత్రం యధాప్రకారంగా పరుగెత్తుతూంది, తలవనితలంపుగా కొన్ని సంగీతధ్వనులు వినబడినయ్. ఇంకా యెక్కువయినయ్ కొంచెం తెల్సుకున్నా ఆ ఊరేగింపు దగ్గరకు వచ్చిందని. కుక్కలు యింకా అరుస్తున్నయ్. హృదయంలో ఏదోబాధప్రవేశించింది. ఆవేదన! ఏదో ఆందోళన!! అదంతా జ్ఞాపకానికి వస్తూంది.

స్కూల్‌ఫైనల్ చదువుతూన్న రోజులవి ఒకనాడు నేను యథాతథంగా స్కూలుకుపోయి తిరిగి వచ్చాను ఎవరో మాయింట్లో వున్నారు కొంతసేపటికి తెల్సుకున్నాను. వారు మాబంధువు లేనని. కాకతాళీయంగా యిద్దరం చూచుకోవటం జరిగింది. ఆమె పదునారేండ్ల యువతి. నిష్కల్మషప్రేమ ఆమె ముఖారవిందాన్ని తన రాజ్యానికి రాజధానిగా చేసికొంది.

నా హృదయం విన్నది ఒక సందేశం 'చూశావా! ఈ ప్రణయ ప్రపంచంలో యెంత ఒంటరిగా కాలంగడువుతున్నానో! మన మిద్దరం హాయిగా కల్సుకుని ఒక్కటి అవుదాం! ప్రణయ ప్రపంచంలో స్వైరవిహారంచేద్దాం!" అని ఎదుటి హృదయం ప్రశ్నించింది, నా హృదయం దానికి జవాబు యిచ్చింది "సరే" అని అలానే రోజులు నడుస్తున్నై. ఒకరి విషయాలొకరికి చెప్పుకున్నాం

ఆమె ఒక అనాథ. మేనత్త చేరదీసింది, కొద్దిగా విద్యాప్రవేశముంది. మాకు యెలాగో దగ్గిర చుట్టమేనట ఇద్దరంగా కులాసాగా కొన్నాళ్లు తిరిగాం, వింతవింత విషయాలు చెప్పుకొనే వాళ్ళం అప్పుడప్పుడు నారింజతోటకు పోయి హాయిగా గడిపేవాళ్ళం నాకు తగిన సలహా యిస్తుండేది, అవసరంవుంటే. నాకుసుమన మఃస్వృతి హృదయసీమలో ప్రణయ బీజం నాటుకొంది. దోహద క్రియల చేత మొక్కయి పెద్దదయి ది. కాలమహిమ! అదిఒక చెట్టు అయింది స్వేచ్ఛకోసం తొంగిచూస్తోంది!!

ఆ రోజూ మామూలుగానే పాస్ వచ్చింది ప్రశ్నించాను "సినిమాకు వస్తావా?" అని, కళ్లు ఆనందంతో మెరిసిపోయినయ్. లలాటం అందంగా వికసించింది, అధరాలు ముద్దుగా ఒత్తిగిల్లాయి. బుగ్గలు సొట్టబడ్డాయి. కాని అంతలో ఆ చిన్నది. బుస్సుమనినట్ల త్రాచులాపడగవిప్పుకుని 'ఆ, నేనేం మీ భార్యానా!' అంది "కాదులే వస్తావా మరి" అన్నా

నాగస్వరం పడుతున్నట్టు

తరువాత రోజులు కొన్ని గడిచినయ్. ఆ రోజున ఆమె తన నగరం చేరుకోవాలి నన్ను సమీపించింది ఆమె "మరిశెలవ్ నన్ను మరువకండి!" "ఆఁ! విన్నాం!" అన్నాను నేను ఆదొక ధీమాతో.

ఆమె వెళ్ళిన తరువాత నాకు చాల వెలితిగా వుంటుంది, లోకమంతా ఆ దొ క క్రూరంగా వుంటుంది,

ఒకనాడు సాంగంగా మా మాతా పితృదేవతలకు వినిపించాను నాకు ఆమెను అర్ధాంగిగా చేయమని. సగం వినిపించుకొన్నారుకుంటా "చాలులే. వోయ్! అన్నాడు తండ్రి రౌద్రాన్ని ప్రదర్శిస్తూ, "బాగానేవుంది ఆడేమిమాటలు బాబు" అంది తల్లి కొద్దికోపంగా, సరేతలవంచు కున్నాను కానున్నది కాకమానదుకదా! అనే ధీమాతో కాలంగడుపుతున్నా.

వేసంగిశెలవలు యీయబడ్డాయి ఏదో భారంతోనే కాలం గడుపుకొంటున్నా ఒక నాడొక ఉత్తరం వచ్చింది మానాన్నగారిపేర అందులో శ్యామలకు వివాహమని లిఖించబడింది. ఇంకవారెవ్వరికీ వీలులేక పోవడంచేత నన్నే పంపడం జరిగింది'

అవూరు వెళ్ళాను. నన్నుచూసింది కాబోలు లోనికి పోయింది. విచారించింది. ఏడ్చింది' నేనూ లోలోన అంతపనీ చేయాల్సి వచ్చింది. ఆవేళ వూరేగింపు. ఆనాడు నన్ను మాయింట్లో చూసి నవ్విన నేత్రాలు విచారంతో కొంచెం ముడుచుకొన్నాయ్ ఆనంద ప్రపూరితమైన ముఖారవిందం దుఃఖ నిలయమయింది, అధరాలు వణుకుతునయ్. బొట్టలు బండదేరినయ్ తరువాత గ్రహించాను నేత్రాలుకొన్ని విరహ బాష్పాలు కూడ రాల్చాయని అబ్బ! అదృశ్యాన్ని చూడలేకపోయాను నాహృదయం కుమిలిపోతూంది భౌతికదేహం కృశిస్తూవుంది, మనస్సు ఆవేదన పొందుతూంది హృదయం చివరకు సమర్ధించుకుంటూంది. "అంతాదైవఘటనా! "అని నా ఊహాసౌధాలు నేలకూలినయ్. నాశన మయనయ్!ఆదేనమయం యిప్పుడుకూడ.

ఇదంతా జ్ఞాపకానికి వచ్చింది టైంచూసాను 3 గంట, అయింది. ప్రకృతిఅంతా ప్రశాంతంగా వుంది నానేత్రాలనుండి వేడికన్నీళ్ళు కారినట్లుగా వున్నై. చొక్కాతడిసింది. హృదయం ఇంకా ఆవేదన తోనేవుంది చేతిలో "జూలియస్ సీజరు" పుస్తకం క్రింది పడి నాదెస వెర్రిగాచూంస్తోది ఆఖరున అంది "అబ్బాయీ! నీకథ చాలా బావుందిరా అని"

